# SRUJANAVANI Voluntary Association

# Science Expo – 2014

Srujanavani organised Science Expo in six ZPH schools ( Lakshmipuram, Veeranarayanam, M.Koduru, Madugula Boys, Madugula Girls and Thuruvolu ) from Feb-28th (National Science day) to Mar-8th (International Women's day). Total 216 models were displayed and about 1800 students visited these expos. "Hydraulic Jack" presented by ZPHS, Thuruvolu students first best and "Power saving system" presented by ZPHS, M.Koduru students got second among all the models.

12 మన మాడుగుల — సాక్షి

## నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలు

**ఎంఈఓ సూర్యనారాయణమూర్తి**

మాడుగుల, న్యూస్‌లైన్: నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలని మండల విద్యాశాఖాధికారి బోళెం సూర్యనారాయణమూర్తి అన్నారు. సృజనవాణి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో ఆయన మాట్లాడారు. ఈ ప్రదర్శనలో తురువోలు, లక్ష్మీపురం, వీరనారాయణం, ఎం.కోడూరు, మాడుగుల బాలుర, బాలికల, హైస్కూల్స్ విద్యార్థులు పాల్గొన్నారు. తురువోలు హైస్కూల్ ప్రథమ బహుమతికి ఎంపిక కాగా, ఎం.కోడూరు హైస్కూల్‌కు ద్వితీయ బహుమతి దక్కాయి. వీరికి సృజనవాణి సంస్థ బహుమతులు అందజేసింది. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు దేముడమ్మ, సంస్థ ఉపాధ్యక్షుడు రామకృష్ణ, సిబ్బంది, ఎ.వి.చంద్రశేఖర్, ఝాన్సీ ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ సూర్యనారాయణమూర్తి

బుధవారం 26 ఫిబ్రవరి 2014 — 16 పేజీలు

## ఆకట్టుకున్న విజ్ఞాన ప్రదర్శన

లక్ష్మీపురం(చోడవరం గ్రామీణం): మండలంలో లక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో మంగళవారం సృజనవాణి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విజ్ఞాన ప్రదర్శన చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థులు సముద్రజలం నుంచి విద్యుత్తు ఉత్పత్తి, పేడతో గ్యాస్ తయారీ, బిందుసేద్యం తదితర పలు రకాల మోడల్స్‌ను తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా స్వచ్ఛందసంస్థ సమన్వయకర్త పి. సురేష్ మాట్లాడుతూ కొన్నేళ్లుగా వ్యక్తి వికాసమే సమాజ వికాసం అనే సిద్ధాంతంతో జిల్లాలో చోడవరం, చీడికాడ, మాడుగుల వంటి పలు మండలాల్లో సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రెండు వారాలపాటు మాడుగుల, చీడికాడ మండలాల్లో ఈ విజ్ఞాన ప్రదర్శన నిర్వహిస్తామన్నారు. అనంతరం బహుమతుల ప్రదానం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో చౌడువాడ ఉన్నత పాఠశాల విశ్రాంత హెచ్‌ఎం వర్మ, ఝాన్సీ, వర్ధని, కుమారికళ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ప్రదర్శన తిలకిస్తున్న గ్రామస్థులు

## ఆకట్టుకున్న సైన్స్‌ఫేర్

మాడుగుల, న్యూస్‌లైన్:

సీవీ రామన్ జయంతి సందర్భంగా స్థానిక జెడ్పీ బాలుర పాఠశాలలో ఆదివారం విద్యార్థులు నిర్వహించిన సైన్స్‌ఫేర్ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా హెచ్‌ఎం చిరంజీవాచారి మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు రూపొందించిన నమూనాలు నిలుస్తున్నాయని ప్రశంసించారు. విద్యార్థి దశనుంచి సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన ఉంటే ఉన్నతస్థాయికి ఎదిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. అడవుల సంరక్షణ, జీవవైవిధ్యం, డ్రిప్ ఇరిగేషన్, అయస్కాంత బలరేఖలు, విద్యుత్ అమ్మీటర్, డైనమా, రోబో తదితర నమూనాలు విద్యార్థుల్లో ప్రతిభను వెల్లడిస్తున్నాయన్నారు. విద్యార్థులు బి.పైడిరాజు, ఎస్.గణేష్, వై.సురేష్ డైనమో ద్వారా రూపొందించిన రోబో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విజ్ఞానశాస్త్ర ఉపాధ్యాయులు కె.ఎ.ఎల్.ఎస్. భవాని, కె.జగ్గారావు, ఎం.జానకి, ఎం.రమణమ్మ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.



సైన్స్‌ఫేర్‌లో నమూనాలు



అడవుల సంరక్షణ ప్రయోజనాలపై రూపొందించిన నమూనా



నమూనాలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

## తురువోలు ఉన్నత పాఠశాలలో...

చీడికాడ: మండలంలోని తురువోలు ఉన్నత పాఠశాలలో విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. రసాయన,భౌతిక,జీవ శాస్త్రల పాఠ్యాంశాల కనుగుణంగా నిర్వహించిన ఈ ప్రదర్శనలో ఆరు నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులు 50 స్టాళ్లు ఏర్పాటు చేశారు. పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో జలచక్రం చిత్రం ఆకట్టుకుంది.విజేతలకు హెచ్‌ఎం బ్రహ్మాజీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.రవిప్రసాద్, సత్యనారాయణ, గణపతి, సూరిదేముడు,పుష్ప, కె.ప్రసాద్ పాల్గొన్నారు.



ప్రథమస్థానం పొందిన జలచక్రం చిత్రం

ఆంధ్రజ్యోతి

విశాఖపట్నం, ఆదివారం 9 మార్చి 2014

## విద్యార్థులకు ప్రోత్సాహం అభినందనీయం

**విద్యాశాఖాధికారి మూర్తి**

మాడుగుల: విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకు సృజనవాణి వంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి బీఎస్ఎన్. మూర్తి అన్నారు. జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో విశాఖపట్నం సృజనవాణి స్వచ్ఛంద సంస్థ ఎగ్జిక్యూటివ్ మెంబర్ రామకృష్ణ ఆధ్వర్యంలో వైజ్ఞానిక ప్రదర్శన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మూర్తి మాట్లాడుతూ, విద్యార్థుల మేధాశక్తిని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం మంచిదన్నారు. పోటీల్లో తురువోలు జడ్పీ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు ప్రథమ స్థానం, ఎం.కోడూరు విద్యార్థులు ప్రదర్శించిన పవర్ సేవింగ్ నమూనాకు ద్వితీయ స్థానం లభించింది. 210 మోడల్స్‌ను విద్యార్థులు ప్రదర్శించారు. ఇలాంటి సైన్స్ ఎక్స్‌పో నిర్వహించడం మాడుగులలో ఇదే ప్రథమం. హెచ్‌ఎం బి.దేముడమ్మ, సృజనవాణి మెంబర్స్, ఎ.వి.చంద్రశే

Srujanavani heartily congratulates all the students, teachers and all the involved who made this year's science expo a successful one. We wish this will continue in coming years too.

**THANK YOU**

**HMs, Teachers, Students, Volunteers and Press**






Srujanavani
Voluntary Association
Yuvakiran






Srujanavani
Voluntary Association
Yuvakiran





